


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం




•సంపుటి : 4 •సంచిక : 219 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ గురువారం 05 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-



# మేడారం అడవుల్లో ఊహించని ఉత్పాతం ఇది..!!

అక్షరవిజేత మేడారం : పచ్చని చెట్లు.. ప్రగతి మెట్లు అని అంటుంటాం. చెట్లు ఎన్ని పెంచితే పర్యావరణానికి అంత మేలు అనేది వాస్తవం. అందుకే.. అడవుల పెంపునకు ప్రభుత్వాలు సైతం అంతటి ప్రాధాన్యతను ఇస్తుంటాయి. ఏటా వర్షాకాలానికి ముందు మొక్కల పెంపకం కార్యక్రమానికి శ్రీకారం చుడుతుంటాయి. వాటి సంరక్షణకు సైతం నిధులు ఇస్తాయి. పర్యవేక్షణకు అటవీశాఖ ఎలాగూ ఉంది. అలాగే.. ఎక్కడెక్కడో అడవులతో పాటు ఊరిబయట సైతం మొక్కలు నాటే కార్యక్రమాలు ఎన్నో చేపట్టారు.

ఇదిలా ఉండగా.. తెలంగాణ రాష్ట్రంలోనూ చెప్పుకోదగిన అడవులు ఎన్నో ఉన్నాయి. నిత్యం పచ్చని చెట్లతో అడవులు కళకళలాడుతుంటాయి. వన్యప్రాణులు ఊళ్లలోకి రాకుండా వాటికి రక్షణగా నిలుస్తున్నాయి. అలాంటి అడవిలో ఒక్కసారిగా ఉత్పాతం నెలకొంది.

సుడిగాలులు చుట్టుముట్టి 50వేల చెట్లను నేలమట్టం చేశాయి. అడవిని పరిశీలించేందుకు వెళ్లిన అటవీశాఖ అధికారులు కుప్పకూలిన చెట్లను చూసి హతాశయులయ్యారు. అయితే.. టోర్నడోల్లాంటి బలమైన సుడిగాలులే ఈ స్థాయిలో చెట్లను కూల్చివేస్తాయని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.

తెలంగాణలోని ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవి 200 హెక్టార్లలో విస్తరించి ఉంది. ఈ అడవిలో పెద్ద ఎత్తున గాలిదుమారం, సుడిగాలులు రావడంతో ఏకంగా 50వేల చెట్లు కుప్పకూలాయి. టోర్నడోలు గంటకు కనీసం 120 కిలోమీటర్ల వేగంతో వెళ్తాయి. ఒక స్పష్టమైన మార్గంలో అవి పయనిస్తాయి. అయితే.. భారీ వృక్షాలు కూడా పడిపోయిన విధానాన్ని బట్టి చూస్తుంటే ఒకవైపే పడి ఉన్నాయి. వేగంగా వీచిన గాలులే ఈ భయోత్పాదానికి కారణంగా కావచ్చని నిపుణులు అంటున్నారు.



మరోవైపు.. ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో చెట్లు నేలకొరగడంపైనా విచారణ చేస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు చెప్పారు. డీఎఫ్ఓ రాహుల్ జావెద్ నేతృత్వంలోని బృందం ఉపగ్రహ డేటా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ), నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ)తో కలిసి పరిశీలన చేస్తున్నారు. భారీ నష్టానికి గల కారణాలను వెతుకుతున్నారు.

## రైల్వేట్రాక్ పునరుద్ధరణ పనులు పూర్తి..

### పలు రైళ్లను రీషెడ్యూల్ చేసిన దక్షిణ మధ్య రైల్వే..!



అక్షరవిజేత మహబూబాబాద్ జిల్లా : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మహబూబాబాద్ జిల్లా ఇంటికన్నె కేసముద్రం మధ్య రైల్వే ట్రాక్ భారీగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత దక్షిణ మధ్య రైల్వే అధికారులు పునరుద్ధరణ పనులు చేపట్టారు. దాదాపు 52 గంటల్లో రైల్వే ట్రాక్ పనులు పూర్తి చేశారు. వరదలతో ధ్వంసమైన రైల్వేట్రాక్‌ను వెయ్యి మంది వరకు కార్మికులు రాత్రింభవళ్లు శ్రమించి పునరుద్ధరణ పనులు చేపట్టారు. అప్‌లైన్ మార్గంలో రైల్వేట్రాక్ పునరుద్ధరణ పనులు పూర్తి కాగా.. డౌన్‌లో అర్ధరాత్రి వరకు పనులు పూర్తికానున్నాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. అప్‌మార్గంలో ట్రాక్ పునరుద్ధరణ పనులు పూర్తి కాగా.. దీంతో రైళ్ల రాకపోకలు మళ్లీ ప్రారంభించినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. విజయవాడ – హైదరాబాద్ మధ్య రైలు సర్వీసులు పునః ప్రారంభమ య్యాయి. వరంగల్ మీదుగా వెళ్లే రైళ్లను అధికారులు పంపుతు న్నారు. మొదట ట్రయల్ రన్‌గా విజయవాడ నుంచి గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలును అధికారులు పంపించారు. భారీ వర్షాల నేపథ్యం ఇటీవల రద్దు చేసిన పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రీషెడ్యూల్ చేసింది. ఇందులో హైదరాబాద్ – పాట్నా (07255) ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ విశాఖపట్నం (12740) గరీబ్‌రథ్ ఎక్స్ ప్రెస్, హైదరాబాద్ విశాఖపట్నం(12728) గోదావరి ఎక్స్ ప్రెస్, సికింద్రాబాద్ సిర్పూర్ కాగజ్‌నగర్ (17233) భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్, లింగంపల్లి సీఎస్‌టీ ముంబయి (17058) దేవగిరి ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ త్రివేంద్రం (17230) ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ గుంటూరు (17202) రైళ్లను రీషెడ్యూల్ చేసినట్లు తెలిపింది. వీటితో పాటు చెన్నై సెంట్రల్ ఎస్ఎంవీడీ కత్రా (16031), త్రివేంద్రం నిజాముద్దీన్ (02443) రైళ్లను పునరుద్ధరించినట్లు పేర్కొంది.

## ఆందోళన వద్దు, దోషులను కఠినంగా శిక్షిస్తాం

### – మంత్రి సీతక్క



అక్షరవిజేత హైదరాబాద్ : ఆసిఫాబాద్ జిల్లాలో ఆటో డ్రైవర్ దాడిలో తీవ్రంగా గాయపడి గాంధి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మహిళను మంత్రి సీతక్క పరామర్శించారు. బాధితురాలికి అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. హాస్పిటల్ నుంచే జిల్లా ఎస్పీతో మాట్లాడారు. నిందితుడిపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటామని హామీనిచ్చారు. నిందితులు ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. దాడి ఘటన వెలుగులోకి రాగానే నిందితుడిని అరెస్టు చేసాం. నిందితుడికి కఠిన శిక్ష పడేలా ఇప్పటికే చర్యలు చేపట్టామన్నారు. జైనూరు ఆదివాసీ యువత సంయమనంతో ఉండాలని కోరారు. ఆందోళన అవసరం లేదు. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని భరోసానిచ్చారు. కాగా, ఆటో డ్రైవర్ దాడిలో మహిళ గాయపడటంపై జైనూర్‌లో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. జైనురు మండల కేంద్రంలో పలు దుకాణాల సముదాయాలకు నిప్పు పెట్టారు. పలు వాహనాలను సైతం తగలబెట్టారు.

## సీఎం రేవంత్‌కు వ్యంగ్యం తప్ప.. పరిపాలన వ్యవహారం లేదు : హరీశ్‌రావు



అక్షరవిజేత తెలంగాణ : ముఖ్యమంత్రి రేవంత్ వద్ద వ్యంగం తప్ప పరిపాలన వ్యవహారం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఊపిరి ఉన్నంతవరకు సిద్దిపేట అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. సిద్దిపేటను ఓర్వలేక ఇక్కడి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని.. అసెంబ్లీలో కొట్లాడి సిద్దిపేట అభివృద్ధిని కొనసాగిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పక్షాల మీద దాడులు, కక్ష సాధింపులకు పాల్పడుతుందని.. హామీల అమలు లేదు.. పరిపాలనపై పట్టింపులేదని మండిపడ్డారు. అరచేతిలో వైకుంఠం చూపించి.. అధికారంలోకి రాగానే పాలనను కాంగ్రెస్ ఆగం చేస్తుందని విమర్శించారు. ఆపదలో పార్టీ పక్షాన ఆదుకునేందుకు వెళ్తే ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ పార్టీ దాడులకు పాల్పడిందని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. పాలు, నీళ్లు ప్రజలే తేలుస్తారన్నారు. రైతు రుణమాఫీ సగం చేసి చేతి ముడుచుకున్నాడని.. వానాకాలం ఐపోతున్నా రైతుబంధు లేదన్నారు. అవ్వాతాతలకు, వికలాంగులకు పెన్షన్ ఇవ్వక కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేస్తుందని మండిపడ్డారు. ప్రజలు కష్టాల్లో, ఆపదల్లో ప్రైవేట్ హాస్పిటల్లో ఖరీదైన వైద్యం పొందితే కొంత మొత్తాన్ని ఉడతాభక్తిగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేసేవాళ్లమని.. ఇందుకు తమ వంతు కృషి చేసిన స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, కేసీఆర్ నాయకత్వంలో సిద్దిపేటను తెలంగాణాలోనే బెస్ట్ నియోజకవర్గంగా అందరి సహకారంతో అభివృద్ధి చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 9నెలల కాలంలో అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని.. కేసీఆర్ ఆశీర్వాదంతో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా సిద్దిపేట తీర్చిదిద్దుకున్నామన్నారు. పదేళ్లలో సిద్దిపేట రూపురేఖలు మార్చుకున్నామని.. సిద్దిపేటలో అనేక విద్యాలయాలు తెచ్చుకున్నామని.. సిద్దిపేటకు మెడికల్ కాలేజ్, మహిళా డిగ్రీ కళాశాల, వెటర్నరీ కాలేజీలను సాధించుకున్నామన్నారు. సిద్దిపేటలో విద్యార్థులకు అన్ని రకాల చదువులు అందాలనే ఉద్దేశంతో సిద్దిపేటకు అనేక విద్యాలయాలు తెచ్చామన్నారు. ఇందులో సగం నిర్మాణం పూర్తయిన వెటర్నరీ కాలేజీని కాంగ్రెస్ ప్రభుత్వం కొడంగల్‌కు తరలించుకుపోయిందని ధ్వజమెత్తారు. కొడంగల్‌కు అవసరమైతే కొత్త కాలేజీని నిర్మించుకోవాలని.. సిద్దిపేటకు అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రూ.150కోట్లతో నిర్మిస్తున్న వెటర్నరీ కాలేజీని గద్దలా తన్నుకుపోతున్న సీఎం రేవంత్ రెడ్డి తీరును ప్రజలు గమనించాలని కోరుతున్నానన్నారు. 9 నెలలు అయింది కోమటి చెరువు దగ్గర శిల్పారామం పనులు ఆగిపోయాయని.. పనులు కాకుండా అడ్డుకుంటున్నారన్నారు. అసెంబ్లీలో కొట్లాడి సిద్దిపేటకు రావాల్సిన పనులను హక్కుగా తీసుకొని వస్తానని.. తన ఊపిరి ఉన్నంతవరకు సిద్దిపేట అభివృద్ధి కోసం కృషి చేస్తానని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## బాసరలో గణపతుల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలని మీటింగ్ నిర్వహించిన ఎస్సై గణేష్



అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర బాసర లో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి... అన్నీ కులాలు, మతాల సమన్వయం తో పోలీస్ అధికారుల నిబంధనలు ఉల్లంఘించకుండా జరుపుకోండి... ప్రతి వినాయక మండపం వివరాలను పోలీస్ వారు కేటాయించిన ప్రత్యేక వెబ్ సైట్ లో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకుని సంబంధిత పత్రాలు పోలీస్ స్టేషన్ లో అందించాలి... డిజె లకు పర్మిషన్ లేదు.. మహారాష్ట్ర లోని డిజేలకు సౌండ్ సిస్టమ్ ఎక్కువగా ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.. మహారాష్ట్ర డిజే లను బుక్ చేసి నిమర్జనం రోజున పెడితే కేసులు నమోదు చేస్తాం... వైర్లకు కొండీలు పెట్టకుండా మీటర్ నుండే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి..గోదావరి నదిలో వరద ఉద్రుతి ఎక్కువగా ఉన్నందున వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు జాగ్రత్త లు పడాలి.. ప్రతి సంవత్సరం వచ్చే పండగలో ఆనందం ఉండాలి కానీ దుఃఖాన్ని మిగల్చవద్దు... ప్రజలందరూ సహకరించాలని కోరుతున్నాం తహసీల్దార్ పవన్ చంద్ర, పాల్గొన్న ముధోల్ సీ ఐ మల్లేష్ బాసర ఎస్సై గణేష్,ఎంపిడిఓ అశోక్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఇతర అధికారులు...

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర నరసింహ ను ఘనంగా సన్మానం!

### -శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పి నవీన్ గుప్తా!!



అక్షర విజేత, శివంపేట.మెదక్ జిల్లా ప్రజా దర్బార్ కు హాజరైన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో వరద పరిస్థితి మరియు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన మరియు గ్రామాల అభివృద్ధి పై మరియు సెప్టెంబర్ 17 నుండి ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన ప్రజా కార్యక్రమం విజయవంతం చేయడం కోసం ప్రభుత్వ అధికారులు తగు శ్రద్ధ వహించి ప్రజల వద్దకు తీసుకుపోవాల్సిందిగా ఈ సందర్భంగా మంత్రి కోరినారు

ఈ సందర్భంగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి నవీన్ గుప్తా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిదామోదర్ రాజ నరసింహ ను ఘనంగా సన్మానించినారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్, ప్రభు లింగం గౌడ్, అరుణ్ ,రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి

### -ప్రభుత్వం నుండి వరద బాధితులను అందరిని ఆదుకుంటాం





అక్షర విజేత నంగునూర్ నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో అధిక వర్షాల వలన ముంపుకు గురై రైతు వేదికలో తాత్కాలికంగా ఆశ్రయంపొందుతున్న బాధితులను కలిసి ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగాఆదుకుంటా మన్న జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి.అక్కెనపల్లి రైతు వేదికలో రెవెన్యూ శాఖ వారిచే తాత్కాలిక శిబిరంలో అక్కెనపల్లి గ్రామానికి చెందిన 23 కుటుంబాలకు చెందిన 53 మంది వరద బాధితులు మంది ఆశ్రయం పొందుతున్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ తో కలిసి వరద బాధితుల తాత్కాలిక శిభిరంను సందరిశించి భాదితులతో మాట్లాడి ప్రభుత్వం తరపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. భాదితులకు శాశ్విత గృహాలు నిర్మించేందుకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఆర్జీలను పరిశీలిస్తామని, వైద్యాధికారులను పంపి అందరికీ వైద్య పరీక్షలు చేపిస్తామని, ఆహారం ఇతర అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాటు చేయాలని బాధితుల పూర్తి వివరాలతో త్వరగా పూర్తి నివేదిక ప్రతిపాదనలుపంపాలని నంగునూరు తహసీల్దార్ సరిత ను ఆదేశించారు. చెరువు బ్యాక్ వాటర్ తో ఇండ్లు ఎఫెక్ట్ అవుతున్నాయి కాబట్టి చెరువులో వాటర్ తగ్గించే ఏర్పాటులను పరిశీలించాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.

## సాయిపుర్ హనుమాన్ దేవాలయంలో శ్రావణమాసం భజన ముగింపు ఉత్సవాలు

### -వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి భక్తులకు అన్నదానం





అక్షర విజేత, తాండూరు : తాండూరు పట్టణం సాయిపూర్ లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో వైభవంగా శ్రావణమాసం ముగింపు కార్యక్రమం నిర్వహించారు.మంగళవారం తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ సాయిపూర్ పట్లోళ్ల బాల్ రెడ్డి, కౌన్సిలర్ పట్లోళ్ల నీరజా, దంపతులు సతీ సమేతంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పుష్పఅభిషేకం, నిర్వహించారు. హనుమాన్ దేవాలయంలో భజన మండలి శ్రావణమాసం పురస్కరించుకుని. కాలనీవాసులు భక్తి పర్వతంతో పిల్లలు పెద్దలు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న భక్తులకు. వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, కాలనీ పెద్దలు కలిసి భక్తులకు అన్నదానం చేశారు.

## మల్లయ్య కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయించిన ఆపద్బాంధవుడు!

### -తాజా మాజీజెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత, శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన మోనగారి మల్లయ్య వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు మాజీ తాజా శివంపేట మండలం జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మల్లయ్య కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయించారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పిల్లి శివకుమార్, పిల్లుట్ల మాజీ ప్రెసిడెంట్ బబ్బూరి వెంకటేష్ ,వార్డు మెంబర్ బోను పుల్లయ్య ,సంద్ర ,డాక్టర్ సుదర్శన్, దాసరి కర్రె సాయిలు, పిల్లుట్ల ఉప సర్పంచ్ దాసరి నర్సమ్మ ,దుర్గయ్య, రెడ్డిపల్లి పోచం, బొడ్డు సురేష్, మరియు పబ్బమహేష్ గుప్తా యువసేన సభ్యులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షట్కర్ జన్మదిన వేడుకలు



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్: పెద్ద శంకరంపేట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ యూత్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షట్కర్ జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి దొర కోలపల్లి సాయిలు, జి వెంకటాపూర్ మారేడు సాయిలు, సుధాకర్,చీలపల్లి సాయిలు, భూమయ్య, బుజరంపల్లి జైపాల్ గౌడ్, మై పాల్ గౌడ్, అంబాదాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువులు,వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్ననేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి రూరల్ సీఐ శ్రీను



**అక్షర విజేత,నంగునూర్:-** నంగునూరు మండలంలోని రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నంగునూరు నుండి జాలపల్లి వెళ్లే రోడ్డులో కానుగు వాగు కల్వర్టుపై నుండి ఉధృతంగా ప్రవహిస్తున్న నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, పోలీస్ సిబ్బంది రోడ్డుకు ఇరువైపులా బ్లాక్ చేయడం జరిగిందని ఇరు గ్రామాల ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని కల్వర్టు కాలువ వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు.

# మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



**అక్షర విజేత కొండపాక** కొండపాక మాజీ ఎంపీపీ అనంతుల శారద అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి బుధవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె కుమారులు విజయ్ కృష్ణ, సంజయ్ కృష్ణ లను పరామర్శించారు. ఆయన వెంట పిఆర్టియు మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, జగన్నాథ్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు

**-ఇద్దరికీ గాయాలు**



**అక్షర విజేత కొండపాక** కొండపాక శివారులో కొమురవెల్లి సమీపంలో రాజీవ్ రహదారిపై బుధవారం ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి హైదరాబాద్ వైపు నుంచి జగిత్యాలకు వెళు న్న కారు కొండపాక శివారులో ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. దాంతో చంద్రశేఖర్, సౌమ్య లకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అరాచకాలు మంచి సాంప్రదాయం కాదు

**-ముంపు బాధితులను పరామర్శించడానికి వెళ్లిన హరీష్ రావు పై రాళ్ల దాడి చేయడం సిగ్గుచేటు**

**-నర్సాపూర్ ప్రెస్మీట్లో బిఆర్ఎస్ నాయకుల ఆవేదన**





**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో బాధితులను పరామర్శించడానికి వెళ్లిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు ఇతర ఎమ్మెల్యేలను, నాయకులను అడ్డుకొని రాళ్ల దాడి చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్ ఈ సందర్భంగా ఆయన మీడియానుదేశించి మాట్లాడుతూ భారీ వర్షాల వలన నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో స్థానిక శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి ప్రోటోకాల్ పాటించడం లేదని బదలాం లేపుతున్నారని చంద్ర గౌడ్ అన్నారు. ప్రోటోకాల్ అనేది ఒక ఎమ్మెల్యేకు మాత్రమే ఉంటుందని, ఇప్పుడున్న లోకల్ బాడీలో ఎవరు కూడా అధికారంలో లేరు కనుక, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, పంచుతున్న వేదిక పైన అధికారులు, ఎమ్మెల్యే మాత్రమే ఉంటున్నారని ఆయన తెలిపారు. ఒక ఎమ్మెల్యే కు మాత్రమే ప్రోటోకాల్ ఉంటుందని ఈ విషయం కాంగ్రెస్ నాయకులకు తెలువదాని వారు పేర్కొన్నారు. ఎలాంటి హోదా లేని వ్యక్తి కాన్వాయ్ నిర్వహిస్తూ సైరన్ వేస్తూ వెళ్లడం అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఆ కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యేని ఆహ్వానించకుండా, అలాంటి కార్యక్రమాల్లో ఎమ్మెల్యేను అవమానించడం ఒక మహిళ అని చూడకుండ అవహేళన చేయడం ఇవన్నీ రాజ్యాంగ విరుద్ధంగా భావిస్తూ ఇట్టి చర్యలను ఖండిస్తున్నామని నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, మాజీ ఎంపీపీలు హరికృష్ణ, రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నైముద్దీన్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బిక్షపతి, శివంపేట పార్టీ మండల అధ్యక్షుడు రమణ గౌడ్, కౌడిపల్లి పార్టీ మండల అధ్యక్షుడు రామ గౌడ్, మాజీ జెడ్పిటిసి బాబ్యా నాయక్, సత్యం గౌడ్, రింగుల ప్రసాద్, జ్ఞానేశ్వర్, మహమ్మద్ షరీఫ్, షేక్ హుస్సేన్, ఫైజాన్, సైఫ్ అలీ, వివిధ మండలాల మాజీఎంపిటిసిలు ,సర్పంచులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న!

## సబ్ కలెక్టర్ ఆసుతూస్ శ్రీ వాతవ్



**గోపాలపురం మండలం అక్షర విజేత,** లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న తూర్పుగోదావరి జిల్లా సబ్ కలెక్టర్ ఆసతుస్ ప్రజలు అపరిమితంగా ఉండాలని ఆయన సూచించారు. బుధవారం దొండపూడి గ్రామంలో గల కొవ్వాడ కాలువ నీటి ఉధృత ఎక్కువగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు వహించాలని సూచించారు. ప్రయాణికుల , రాకపోకల్లో ఎటువంటి నష్టం లేకుండా కాపాడుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా కాలవ పక్కన వ్యవసాయం చేస్తున్న రైతులను గేదెలు లేదా ఆవులు పొలం కి వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గోపాలపురం మండలం నుండి దొండపూడి వరకు సుమారు 15 గ్రామాల రాకపోకలు ఉన్నాయని వరద కాలువ నీటి ఉధృత్వానికి దృష్టిలో ఉంచుకొని ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. పొవ్వాడ కాలువ నీటి ఉధృతి కారణంగా సాగిపాడు దొండపూడి మధ్య జాన్ వెన్ పరిశీలించిన సబ్ కలెక్టర్ యుద్ధ రంగంలోకి దిగి, ద్విచక్ర వాహనాలు, కార్లు లారీలు, రాకపోకలు లేకుండా తక్షణమే చర్యలు తీసుకొని, ప్రమాదాలు ఎర్రగొండ సూచికలు ఏర్పాటు చేశారు. రెవెన్యూ సిబ్బంది. ఆయన వెంట ఇంచార్జ్ తాసిల్దార్ కె ప్రదీప్ రెవెన్యూ అధికారులు ఉన్నారు

# కష్టంతో కాదు ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలు తీసుకురావాలి

**-కన్న తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి : కామారెడ్డి జిల్లా కలెక్టర్**

**-అధికారులు అందుబాటులో ఉండాలి**

**-బాలికల వసతి గృహాల్లో మౌలిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి**

**-బాలికలకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్య అందించాలి..**



**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా బాన్సువాడలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బాన్సువాడ పట్టణంలో పర్యటించి సబ్ కలెక్టర్ ఆఫీస్ లో బాన్సువాడ డివిజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారానే చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి ప్రభుత్వం మీరు శ్రద్ధగా చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పించిందని 10 వ తరగతి ఫలితాల్లో 100 శాతంరిజల్ట్ తో 10/10 జిపి సాధించాలని సూచించారు.అనంతరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులు చదువుల చురుగ్గా ఉండేలా బోధన జరగాలని, మెనూ ప్రకారం ఆహారం అందించాలని, ఎల్లప్పుడూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు, హాస్టల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. పోటీ ప్రపంచంతో పోటీపడేలా క్రమశిక్షణతో చదవాలని విద్యార్థినిలకు సూచించారు.బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషెంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. స్కానింగ్ రూమ్, ప్రసూతిగది ని పరిశీలించి ఆస్పత్రిలో అందుతున్న వైద్యసేవలపై పై రోగులతో ఆరా తీశారు. అదిక వర్షాల వలన సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండి జ్వరంతో ఆస్పత్రి వచ్చే ప్రతి ఒక్కరికి రాపిడ్ ఫీవర్ టెస్ట్ నిర్వహించి అవసరమైతే ఎలీసా టెస్ట్ చేసి నిర్ధారణ చేయాలని కోరారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 09 మందికి రూ.14.500/-వేల రూపాయల జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 09, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 09 మందికి ? 14,500/-వేల రూపాయల జరిమాన విధించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండేటట్టు గ్రామాల్లో అధికారులు చూడాలి

**-దోమలు నీటిలో నిలువ లేకుండా డ్రై డే ఫ్రైడే చేయవలెను.**

**-సీజనల్ వ్యాధులపై ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశం.**

**-వైద్యాధికారులను,సూపర్వైజర్లను ఆదేశించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు.**





**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కేంద్ర కార్యాలయంలో జిల్లాలోని అన్ని పి.హెచ్.సి. వైద్యాధి కారులకు సూపర్వైజర్లకి సీజనల్ వ్యాధుల పట్ల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ,,,ఈ సీజన్లో నీటి ద్వారా దోమల ద్వారా మరియు గాలి ద్వారా కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అందులో ప్రధానంగా ప్రస్తుతం దోమల ద్వారా డెంగు జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయని మనం చూస్తూనే ఉన్నాం.కానీ వాస్తవానికి 2022లో 765 కేసులు 2023లో 543 కేసులు 2024లో ప్రస్తుతం 210 కేసులు మాత్రమే ఈ సంవత్సరం రావడం జరిగింది.మరి చాలావరకు పత్రికల ద్వారా కేసులు ఎక్కువగా వస్తున్నాయని చూస్తున్నాము.దీనికి స్పందనగా సిబ్బంది అందరూ కేసులు వచ్చిన వెంబడే మనం ముందు జాగ్రత్త చర్యలు చేయాలని సూచించారు.అందులో ఫీవర్ సర్వే తర్వాత లైన్ డిపార్ట్మెంట్స్ తో కలిసి పాగింగ్ చేయించడం పైరత్వం వంటివి స్ప్రే చేయించడం ఆయిల్ బాల్స్ ను వదలడం గాంబిసియ చేపల్ని వదలడం వంటి కార్యక్రమాలను చేస్తూ ప్రజలకు వీటి పట్ల అప్రమత్తంగా ఉండేటట్టు దోమలు పుట్టకుండా నిలువ నీటిని లేకుండా డ్రై డే ఫ్రైడే చేయవలెనని అదేవిధంగా కుట్టకుండా ఇంటి కిటికీలకు మెస్ అదేవిధంగా ధోమతెరలను వాడే విధంగా ప్రజల్ని చైతన్యం చేయాలని సూచించారు.అదేవిధంగా మాతాశిశు సంరక్షణ చర్యలలో అందరు గర్భవతుల నమోదు తో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు అయ్యేటట్టుగా చూడాలని పుట్టిన ప్రతి బిడ్డకి 100% వ్యాక్సినేషన్ చేయాలని సూచించారు.క్షయవాది కార్యక్రమంలో కొత్త కేసులు గుర్తించడమే కాకుండా చికిత్సతో పాటు వాళ్లకు అందవలసిన డబ్బులు సకాలంలో వచ్చేటట్టుగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారులు వైద్యాధికారులు మరియు క్షేత్ర సాయి సిబ్బంది పాల్గొన్నారు...

# దుద్దెడ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ



**అక్షర విజేత కొండపాక** కొండపక సిద్దిపేట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్ బుధవారం అందజేశారు. కార్యక్రమంలో దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ , వాసవి క్లబ్ యూత్ క్లబ్ అధ్యక్షులు ఆర్వేపల్లి హరి కిరణ్, చకిలం రవి , గంప కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నా సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చిన్నారులు



**అక్షర విజేత రామకృష్ణాపూర్** శిల్పారామం తిరుపతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని శిల్పారామం కళావేదికపై నిర్వహించిన సప్తగిరి కళారాధన కార్యక్రమం లో రామకృష్ణాపూర్ లోని బిఎల్ అల్ఫోన్సా కాన్వెంట్ హైస్కూల్లో నిర్వహిస్తున్న సమీక్ష ఆర్ట్స్ అకాడమీ కి చెందిన విద్యార్థుల కూచిపూడి నృత్యప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి . అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు అభిషేక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో సమీక్ష ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మెర్సీ రాణి సారథ్యంలో , ప్రముఖ నృత్యగురువు శ్రీ మొయినుద్దీన్ శిష్యబృందం నాట్యప్రదర్శన అందరిని ఆకట్టుకుంది .

కార్యక్రమం లో ప్రదర్శన అనంతరం గురువులకు , విద్యార్థులకు ముఖ్యఅతిథి అన్నమాచార్య వంశస్థులు తాళ్ళపాక స్వామి వారి చేతులమీదుగా ఘనంగా సన్మానసత్కారాలు అందజేశారు . అనంతరం ముఖ్యఅతిథి మాట్లాడుతూ సమీక్షా ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులను , గురువులను వారి అద్భుతమైన నృత్యప్రదర్శనలకు గాను ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు. సమీక్ష,



ఆశ్లేష,అనుశ్రీ,అభిజ్ఞ,తన్మయి,దీక్షిత,అమూల్య,సాయి వర్షిని, హారిక, గాయత్రి,శ్రీ వైష్ణవి,రచన, రవిశ్రేణి,వేర్నిక,అశ్విత,మన్విత, అలాగే తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హైడ్రా పేరుతో 20 లక్షలు చీటింగ్ చేసిన ఫిజియోథెరపీ డాక్టర్ బండ్ల విప్లవ్ సిన్హా

**-డికాయ్ నిందితున్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న సంగారెడ్డి జిల్లా పోలీసులు**

**-వివరాలు వెల్లడించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్**



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలంలో హైడ్రా పేరుతో ఓ వ్యక్తి ఘరానా మోసానికి పాల్పడ్డ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయమై సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ పత్రికా విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బండ్ల విప్లవ్ సిన్హా తండ్రి వీరయ్య వయసు 42 సంవత్సరాలు ఇంటి నెంబర్ 61 సాయి విల్లాస్ కాలనీ అమీన్పూర్ సంగారెడ్డి జిల్లాలో నివాసం ఉంటూ ఫిజియోథెరపిస్టు డాక్టర్ గా పని చేస్తున్నాడని, ఇతని సొంత గ్రామం ఖమ్మం పట్టణం గత ఏడు సంవత్సరాలుగా అమీన్పూర్ లో అద్దెకు ఉంటూ అమీన్పూర్ చుట్టుపక్కల ఉండే వ్యక్తుల మాదిరిగా ఖరీదైన ఇళ్లలో ఉంటూ విలాసవంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని, అమీన్పూర్ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించగా ఇక్కడ ఎక్కువ నాన్ లోకల్ వారు ఉండే ప్రభుత్వ స్థలాలలో, ఎఫ్ టి ఎల్ ,బఫర్ జోన్లలో అక్రమ ఇండ్ల నిర్మాణం చేపట్టడం గమనించి వారిని ఎలాగైనా బెదిరిస్తే వారి వద్ద నుండి అధికంగా డబ్బులు వసూలు చేయవచ్చని నిర్ణయించుకొని ఇంటికి సోషల్ వర్కర్ ఆక్టివిటీస్ అని ఫ్లెక్సీ బోర్డు పెట్టుకున్నాడని తెలిపారు. అప్పటినుండి చుట్టుపక్కల ప్రాంతాల్లో చెరువులు, కుంటలు ఆనుకొని ప్రభుత్వ స్థలంలో ఎవరైనా ఇల్లు కడితే అట్టి ఇంటి యజమానులను, బిల్డర్ వద్దకు వెళ్లి బెదిరించి, మీకోసం పేపర్లో రాయిస్తానని, కలెక్టర్/రెవెన్యూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని బెదిరించి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేయడం జరిగిందని తెలిపారు. గత కొంతకాలంగా నిందితుడు బండ్ల విప్లవ్ సిన్హా నివాసముండే సాయి విల్లాస్, ఫ్యూజన్ స్కూల్ వెనుకల అమీన్పూర్ చెరువు నుండి వచ్చే నాలకు అనుకొని MCOR ప్రాజెక్ట్ ఎల్.ఎల్. పీ పేరుతో ఒక పెద్ద నిర్మాణ సంస్థ విల్లా నిర్మాణాలు చేస్తుందని, ఆ ప్రాజెక్టుకు వెళ్లేదారి అమీన్పూర్ చెరువు మధ్యలో వస్తుందని నిందితులు అట్టి వ్యక్తుల వద్దకు వెళ్లి మీరు వేసిన రోడ్డు నాలా వరదకు అడ్డు వస్తుందని, ఆ ప్రాజెక్టు అక్రమంగా నిర్మిస్తున్నారని చెప్పి వారిని ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించడని జిల్లా ఎస్పీ రూపేష్ తెలిపారు. తేదీ.14.08.2024 నాడు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్ అమీన్పూర్ కు వచ్చిన తర్వాత ఆరోజు రాత్రి నిదితుడు MCOR ప్రాజెక్టు ఎల్.ఎల్.పి రాజేందర్ కు వాట్సఅప్ కాల్ చేసి ప్రాజెక్టుకు పక్కనగల ఇరిగేషన్ నాలా గురించి కలిసి మాట్లాడాలి అని అన్నాడని, దానికి అతను సరే వస్తానని తెలుపడంతో మరో మూడు రోజుల తర్వాత అశోక్ నగర్ వద్ద కలుద్దామని తెలిపారని తెలిపారు. నిందితుడు హైడ్రా కమిషనర్ రంగనాథ్తో దిగిన ఫోటో చూయించి వారిని బ్లాక్ మెయిల్ చేసి 20 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చెయ్యగా చివరగా 16 లక్షలు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశాడని తెలిపారు. ఎలాంటి ఆపద వచ్చిన అన్ని రకాలుగా మీకు తోడుగా ఉంటానని లేదంటే పేపర్లో తప్పుడు వార్తలు రాయిస్తానని వారిని బెదిరించాడని తెలిపారు. తర్వాత వాట్సఅప్ ద్వారా రెండు మూడు రోజులు మెసేజ్లు చేశాడాని, పోయిన నెల 25వ తేదీన టీఎన్జీవో కాలనీ గచ్చిబౌలి లో కలుద్దాం అనగా ఆరోజు అక్కడ తన పార్టనర్తో వచ్చి కలిసాడని, ఆరోజు అడిగిన డబ్బులు ఇవ్వకుంటే రోజు పేపర్లో ప్రాజెక్టు గురించి అసత్య ప్రచారం చేస్తానని, హైడ్రాకు ఫిర్యాదు చేస్తానని, డబ్బులు ఇస్తే పేపర్లో రాకుండా హైడ్రా ఏం చేయకుండా చూసుకుంటానని ప్రాజెక్టు ఎల్.ఎల్. పి రాజేందర్ తో అన్నాడని తెలిపారు. అయితే గత మూడు రోజుల క్రితం రాజేంద్రనాథ్, మంజునాథ్ రెడ్డి, మరో ఇద్దరితో కలిసి నిందితుడు బండ్ల విప్లవ సిన్హా ఇంటికి వచ్చి అతను అడిగిన డబ్బులలో రాజేంద్రనాథ్ రెండు రక్షల రూపాయలను అడ్వాన్స్గా ఇవ్వగా, డికాయి ఆపరేషన్లో ఉన్న టాస్క్ ఫోర్స్, అమీన్పూర్ పోలీసులు అట్టి డబ్బుతో సహా నిందితుని పట్టుకొని క్రైమ్ నెంబర్.563/2024 సెక్షన్ 308(5) బి .ఎన్ .ఎస్ ఆక్ట్ ప్రకారం అమీన్పూర్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్కు పంపడం జరిగిందని పేర్కొన్నారు. హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడితే అట్టి సమాచారాన్ని నేరుగా నా నెంబర్కు 8712656777 ఫోన్ ద్వారా గాని, వాట్సాప్ ద్వారా గాని సమాచారం అందించాలని, అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రూపేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పి ఏ .సంజీవరావు, అమీన్ పూర్ ఇన్స్పెక్టర్ నాగరాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ మల్లేశం, ఎస్బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసి మంజీరా నదిలోకి వరద నీరు

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం చేతుల మీదుగా నిజాం సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత**





**అక్షర విజేత నిజాంసాగర్** ఉమ్మడి జిల్లాకు వరప్రదాయిని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిండుకుండలా మారింది. బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ సలదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గేట్లు ఎత్తి మంజీరా నదిలోకి నీటిని విడుదల చేశారు. ఈ దృశ్యాన్ని చూడడానికి పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం తో నిండడంతో నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసి మంజీరా నదిలోకి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గేట్లు నుంచి నీరు వస్తున్న దృశ్యాల వద్ద ఫోటోలు దిగడానికి ప్రజలు పోటీపడ్డారు. అనంతరం పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టంతో జలకళ నిండుకుందని పోచారం వెల్లడించారు. సాగర్ ఆయకట్టు కు రెండో పంటకు సాగునీటి డోకా లేదు అంటూ పోచారం శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గ రైతులకు ఈ ప్రాజెక్టుపై ఆధారపడి సాగు చేస్తుంటారు. ప్రస్తుతం పూర్తి నీటిమట్టం తో సాగర్ నిండుకుండలా మారడంతో రెండో పంటకు డోకా లేదు అంటూ పోచారం శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. అంతేకాకుండా నిజామాబాద్ పట్టణానికి తాగునీరు అందించడానికి నీటి కొరత లేదు అంటూ ఆయన వెల్లడించారు . నిజాంసాగర్ ఆయకట్టు కింద ఒక లక్ష 15 వేల ఎకరాల ఆయకట్టు ఉంది అంటూ పోచారం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి జై ప్రదీప్ తదితరులు.

# వైద్య వృత్తిలో ఉత్తమ సేవకుడు

**-పేద ప్రజలకు సేవ చేయడంలోనే దైవత్వం దాగి ఉందని భావించే నిస్వార్థపరుడు**

**-వైద్య వృత్తిలో ఎంతో మంది ప్రజల ప్రాణాలను కాపాడిన దైవ సమానుడు**

**-నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడే పోరాట యోధుడు**

**-ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలకు ఊపిరి పోసే హిందూసింహం**

**-ఉమ్మడి ఓరుగల్లు ప్రజల ముద్దుబిడ్డ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** వైద్య వృత్తిలో తాను ఒక ఉత్తముడు..పేద ప్రజలకు సేవ చేయడంలోనే దైవత్వం దాగి ఉందని భావించే ఆయనొక నిస్వార్ధపరుడు..వైద్య వృత్తిలో ఎంతోమంది ప్రజల ప్రాణాలను కాపాడిన దైవ సమానుడు..ఆయన నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడే పోరాట యోధుడు..ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలకు ఊపిరి పోసే హిందూ సింహం..ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ముద్దుబిడ్డ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్..వైద్య వృత్తిలో రాణిస్తూనే..రాజకీయంగా తండ్రి సిరంగి సౌందరయ్య వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని..జాతీయ భావాలు కలిగిన విద్యార్థి పరిషత్ లో పనిచేసి..ఎందరో యువకులను దేశభక్తులుగా తీర్చిదిద్దాడు. కమ్యూనిజం లేని నిజం అనే సిద్ధాంతంతో చైనా దేశానికి తొత్తులుగా మారి..భారతదేశ విచిన్నానికి కుట్రలు చేసే కమ్యూనిస్టుల సిద్ధాంతాలను ఎదిరించి పరకాల పోరుగడ్డపై విద్యార్థి, యువకులలో జాతీయ స్ఫూర్తిని నింపిన సిరంగి సంతోష్ కుమార్ తండ్రి సౌందరయ్యను నరహంతకపు నక్సలైట్ గుండాలు రైపిల్లతో దాడి చేసి, హత్య చేసిన జంకక..ప్రధాని నరేంద్రుడి ఆశయ సాధకుడై..హిందూ మతాన్ని విస్తరించడంలో తన వంతు కృషి చేస్తున్నాడు. అదేవిధంగా పాయిజన్ తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడే ఎంతోమంది ప్రజలు, యువకులు, విద్యార్థుల ప్రాణాలను కాపాడుతూ వైద్య వృత్తికే వన్నెతెచ్చిన డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ నాటి నుంచి..నేటి వరకు నమ్ముకున్న లక్ష్యం వైపు పయనించడమే ధర్మంగా భావించి..ఎలాంటి పదవులను ఆశించకుండా.. ముందడుగు వేస్తున్న సంతోష్ అన్నను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాల లేదా భూపాలపల్లి నియోజకవర్గాలలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే ఆయన గెలుపు సునాయాసం అవుతుందని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సుపరిచితుడైన సంతోష్ అన్న గెలుపులో భాగస్వాములు కావాలని యువకులు, విద్యార్థులు ఉవ్విళ్లూరుతున్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి - గుండగాని మధుసూదన్



**అక్షర విజేత మరిపెడ:-** రాష్ట్రంలో పట్ట నష్టం 5, లక్షల ఎకరాల్లో పత్తి, వరి, మొక్కజొన్న, మిరప నష్టం జరిగిన పంటలకు ఎకరాకు 30, వేల నష్టపరిహారం చెల్లించాలి, రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి, వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి, తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలి ఎకరాకు 30 వేల నష్టపరిహారం ఇవ్వాలి ఈ తీవ్ర ముప్పు నుండి రైతులు, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి పంట నష్టం అంచనాలను తయారు నీట మునిగి న వాణి జ్య ఆహార పంటల దిగుబడులు బాగా తగ్గిపోయో పరిస్థితి ఉన్నందున నీట మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి, పంట నష్టానికి రూ,20 వేల వరకు నష్టపరిహాన్ని వాస్తవ సాగు దారులకే ఇవ్వాలి, క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి తక్షణమే రైతులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరారు,ఈ కార్యక్రమంలో అంగడి రాములు, అల్లీ శ్రీనివాస్ రెడ్డి, బోడపట్ల లింగయ్య ,సంకటి కొమరయ్య , షేక్ షరీఫ్, పెద్దపులి బాసు,తదితరులు.

# ఆర్టీజన్ జేఏసీ జాక్ జిల్లా చైర్మన్ గా తిప్పరాజు రాజు



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మొగుళ్లపల్లి విద్యుత్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ టీజీ ఎన్పీడీసీఎల్ ఆర్టిజన్ జేఏసీ భూపాలపల్లి జిల్లా చైర్మన్ గా తిప్పరాపు రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ రోజు ఆర్టీజన్ కార్మికులు యూనియన్లకు అతీతంగా భూపాలపల్లి డివిజన్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్టీజన్ జిల్లా జేఏసీ ఏర్పాటు చేసుకున్నారు. జిల్లా కమీటీ చైర్మన్ గా తిప్పారపు రాజు, జిల్లా కన్వీనర్ గా మోత్కూర్ కోటి లు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన తిప్పరపు రాజు, మోత్కూరి కోటి లు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో సుమారు 20సంవత్సరాల నుండి సంస్థను నమ్ముకుని 19615 మంది కార్మికులు ఆర్టీజన్ గా డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్నారని వీరికి గత ప్రభుత్వం రెగ్యులర్ పేరుతో మోసం చేసిందని ఆర్టీజన్ గా డిపార్ట్మెంట్ గుర్తించింది కానీ పూర్తి స్థాయి రెగ్యులర్ చేయలేదని వీరికి అర్హతను బట్టి ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని మేనేజ్మెంటును డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీజన్ కార్మికులు ఎల్ రాజయ్య, కోనరి భాస్కర్, దాస్యపు స్వామి, తిప్పారపు శ్రీనివాస్, కొత్తూరి మధుతదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ఫీవర్ సర్వే



**అక్షర విజేత వాజేడు** ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లం అప్పయ్య,మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ వైద్య అధికారి భవ్య శ్రీ ఆదేశాల మేరకు వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోగల మురుమూర్ గ్రామపంచాయతిలోని గ్రామాలలో ఆరుగుటపల్లి, బొల్లారంలో వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కొమరం మహేంద్ర,పల్లె దవాఖాన వైద్యాధికారి జ్ఞానస ఆధ్వర్యంలో ఇంటింటా మలేరియా, డెంగు,టైఫాడ్ వంటి వ్యాధుల పట్ల ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించడం జరుగుతుంది.నెలలో కాన్పుకి ఉన్న గర్భవతులను పరీక్షించి రెండు రోజులు ముందుగానే వైద్యశాలకు రావాలని తెలియ పరచడం జరిగింది.గ్రామాలలో సర్వే నిర్వహించి గర్భవతులను బాలింతలను వైద్య శిబిరంలో పరీక్షించటం జరిగింది.ఇంటి చుట్టుపక్కల పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు తెలియపరచడం జరిగింది.నిలువ ఉంచిన నీరు పారబోయటం,కాలవలో తిమోపాస్ మందు చల్లటం, కాచి చల్లారి నీరు తాగమనడం,జ్వరం వస్తే వెంటనే వైద్యశాలకు రావాలని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ మందులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువ ఉన్నందున తల్లిదండ్రులకు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి తెలియ పరచడం జరిగింది.వర్షాకాలంలో మంచినీరు వేడి చేసుకుని తాగాలని,దోమలు కుట్టకుండా చూసు కోవాలని రాత్రిపూట తప్పనిసరిగా దోమతెరలు వాడాలని తెలియపరచడం జరిగింది.వైద్య శిబిరాలు ఆరుగుంటపల్లి,బొల్లారం పరీక్షించుకున్న వారు 84 మంది,గర్భవతులు 7, బాలింతలు 3,క్షయ వ్యాధి రస్తులు 1,రక్త పోటు 8 పరీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ కోటిరెడ్డి, ఏఎన్ఎం రాజేశ్వరి,ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# వెంకటాపురంమండలంలోని అన్ని గ్రామాల్లో హెల్త్ క్యాంపు లు నిర్వహించాలి

**-సిపిఎం పార్టీ డిమాండ్**




**అక్షర విజేత వాజేడు** : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో వంకా. రాములు అధ్యక్షతన సమావేశం జరిగింది, ఈ యొక్క సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల. వెంకటరెడ్డి హాజరై వారు మాట్లాడు తూ, వర్షాలు అధికంగా కురవడంతో మండల వ్యాప్తంగా రైతులకు పంట నష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు,మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో విషజ్వరాలు సంభవించినందున అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు, వర్షాలు అధికంగా కురవడంతో మండలంలో రోడ్లు పాడైపోయినందున వాటిని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు .మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రభుత్వ అధికారులు సర్వేలు నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు తయారు చేసి పంపాలని కోరిన తెలిపారు, ఈ సమావేశం లో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు , సాంబశివ, గ్యానం. వాసు, మండల కార్యదర్శి కుమ్మరి .శ్రీను, ఆదినారాయణ,చారి, నాగేశ్వరరావు, సత్యం, మాణిక్యం, పోశాలు,ఇర్ప శ్రీను,రాము, ప్రసాద్, విజయ్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులు మాంసాహారం దుకాణాలు బంద్ చేయాలి



అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర బాసర మండల కేంద్రంలో వినాయక చవితి పండుగ పురస్కరించుకుని వినాయక నవరాత్రులతో పాటు దసరా నవరాత్రులు కూడా మాంసాహారాన్ని పూర్తిగా నిషేదించాలని మాంసాహార దుకానాదరులకు గ్రామ పంచాయతీ తరుపున నోటీసులు పంపాలని బాసర వినాయక చవితి మరియు దసరా పండగలకు మాంసాహార నిషేధిత గ్రామంగా ఉంచాలని కోరిన గ్రామ వీడిసి. కమిటీ, ఒక ప్రకటనలో తెలిపారు దీనికి సభ్యులు అందరూ కట్టుబడి మాంసాహార నిషేధిత పండగలను నిర్వహించాలని గ్రామ పంచాయతీ ఈవో కి వినతి పత్రాన్ని సమర్పించిన బాసర సభ్యులు......

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ముగ్గురు ఎంపిక





అక్షర విజేత కొండపాక ఉత్తమ ఉపాధ్యాయులగా ముగ్గురు ,ఎంపి కయ్యా కుకునూర్ పల్లి మండల కేంద్రం లోని మండల ప్రాథమిక పాఠశాలకు చెందిన కె రాంచంద్రం , లకుడారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కోటిపల్లి సత్యవిజయ( హిందీ ), ఎల్లాయగుడా గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల చెందిన జె లత లు జిల్లా ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైనారు.

ఈసందర్భంగా వీరిని తోటి ఉపాధ్యాయుల బృందం అభినందించరు.

## కబ్జా కోరల్లో ప్రభుత్వ భూమి

**-ఆలంపల్లి సర్వేనెంబర్ 269 భూమి విలువ కోటి పైనే**

**-హైకోర్టు ఆదేశించిన సర్వేలో బయటపడ్డ నిజ స్వరూపం.**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆలంపల్లి సర్వే నంబర్ 266,267, 268,269.మొత్తం 6.25 కుంటలు భూమి గత 9సంవత్సరాల క్రితం నుండి తహసీల్దార్ కార్యాలయం లో సర్వేకోరకు అప్లై చేసుకొనగా సర్వేలో భూమి సరిగ్గా తేలేకపోవడంతో డివిజన్ సర్వే అనంతరం ఏడి సర్వే కొరకు ఆపిల్ చేసుకున్నప్పటికీ పూర్తిగా నిర్ధారణ రాకపోవడంతో సదరు భూ యజమాని మహమ్మద్ మీర్జా షా హైకోర్టుకు ఆశ్రయించడంతో అందుకు హైకోర్టు రాష్ట్ర రెవెన్యూ సెక్రటరీ, వికారాబాద్ జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే, మండల సర్వేలకు కోర్టు మహమ్మద్ మీర్జా షా కు సంబంధించిన సర్వే నంబర్ల హద్దులు చూపించాలని ఆదేశించడంతో. ఎట్టకేలకు బుధవారం రోజు వికారాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. రామ్ రెడ్డి మరియు మునిసిపల్ అధికారుల మరియు చుట్టూ పక్క భూమి యజమానుల సమక్షంలో సర్వే నిర్వహించి హద్దులు పాతించడం జరిగిందని సదరు భూ యజమాని మరియు అసిస్టెంట్ డైరెక్టర్ పేర్కొన్నారు. సర్వేనెంబర్ 269 లో, రాజీవ్ నగర్ కాలనీ కి సంబంధించిన వీకర్ సెక్షన్ పార్క్ భూమి దాదాపు అర ఎకరా(0-20) గుంటల భూమిని ఓ పొలిటికల్ నాయకుడు కబ్జా చేశారని ఆ భూమిని మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకొని కాలనీ అవసరాల కొరకు ఉపయోగించే విధంగా మున్సిపల్ అధికారులు చర్య తీసుకోవాలని కాలనీ వాసులు మున్సిపల్ అధికారులకు కోరుతున్నారు.

# వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

# పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ.



అక్షర విజేత సిద్దిపేట ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి మాట్లాడుతూ ప్రశాంతమైన శాంతియుతమైన వాతావరణంలో పండుగలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వినాయక మండపాలు ట్రాఫిక్ కు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలను సంబంధిత మండల స్థాయి అధికారులు అందరూ కలసి సందర్శించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

వినాయక నిమజ్జనం వెళ్లే రూట్లో రోడ్లు డ్యామేజ్ అయితే వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా కరెంటు సప్లై లో ఎలాంటి ఇబ్బంది ఉండకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.నిమజ్జనం ప్రదేశాలలో కరెంటు లైటింగ్ విషయంలో తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను,మున్సిపాలిటీ వర్కర్స్ ను,ఫైర్ సిబ్బందిని, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం,సరియైన లైటింగ్, నిమజ్జన ప్రదేశంలో చుట్టూ బారికేటింగ్ అన్ని రకాల ఏర్పాట్లు చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ సంవత్సరం ప్రభుత్వం ఈకో వినాయకులు విగ్రహాలు అందజేయడం జరుగుతుందని మహిళా సంఘాల గ్రూపులతో ఈ విగ్రహాలు ఇచ్చే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఐదు మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు శానిటైజర్, లైటింగ్ బారికేటింగ్ ఇంటర్ సప్లై అన్ని ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు ఆర్డీవో స్థాయిలో అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ప్లీజ్ కమిటీ మీటింగ్, కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం జరిగే ప్రదేశాలను అధికారులందరూ కలసి సందర్శించాలని తెలిపారు.

వినాయక నిమజ్జనం జరిగే పెద్దపెద్ద చెరువుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. పనులు ఎలా జరుగుతున్నాయో బంధిత ఆర్డీవోలు ప్రతిరోజు మానిటర్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ, మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలో 2730 వినాయక మండపాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలీస్ స్టేషన్, సర్కిల్, సబ్ డివిజన్ లెవల్ లో పీస్ కమిటీ మీటింగ్, వినాయక మండపాల ఆర్గనైజర్లతో మీటింగ్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు లేకుండా అన్ని డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. మండపాల వద్ద ముఖ్యమైన డిపార్ట్మెంట్ అధికారుల ఫోన్ నెంబర్లు మండప ఆర్గనైజర్లు ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద మరియు వినాయక నిమజ్జనం కార్యక్రమాల వద్ద డిజె నిషేధించడం జరిగిందని తెలిపారు.

వినాయక నిమజ్జనం ప్రదేశాలలో ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్



సపరేట్గా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మరియు పార్కింగ్ ప్రదేశాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆన్లైన్లోనే పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వినాయక మండప ఆర్గనైజర్లకు ఒక రూట్ మ్యాప్ ఇస్తామని తెలిపారు. ప్రతి వినాయక మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. మున్సిపాలిటీ సిబ్బంది ప్రతిరోజూ శానిటైజ్ చేయాలని సూచించారు.

ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వినాయక మండపాలు రోడ్డుపై పెట్టవద్దని తెలిపారు. వినాయక మండపాల వద్ద పాయింట్స్ బుక్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మరియు వినాయక నిమజ్జనం జరుగు ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ గరీమా అగ్రవాల్, ఆర్డీఓలు సదానందం, బన్సీలాల్, రామ్మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి దేవకిదేవి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస మూర్తి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, మత్స్య శాఖ సురేష్ బాబు, నీటిపారుదల శాఖ రమేష్, ఫైర్ డిపార్ట్మెంట్ పరమేశ్వర్, విద్యుత్ శాఖ చంద్ర మోహన్, ఆర్బి ఈఈ రాములు, సిద్దిపేట గజ్వేల్ దుబ్బాక చేర్యాల మున్సిపల్ కమిషనర్లు ఆశ్రిత్ కుమార్, నర్సింలు, రమేష్, నాగేందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# చెరువుల అభివృద్ధికి కృషి

**-ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్**



అక్షర విజేత : తొర్రూరు,మహబూబాబాద్ ప్రతినిధి : చెరువుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని నీటిపారుదల శాఖ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

మండలంలోని వెలికట్ట గ్రామ ఊర చెరువు కరకట్ట బలహీనంగా ఉండి ప్రమాదకరంగా మారడంతో స్థానికుల సూచన మేరకు ఇరిగేషన్ శాఖ సిబ్బంది బుధవారం చెరువు కరకట్ట మరమ్మతు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ చెరువులు కర్షకుల కల్పతరువులని, ఆయకట్టుకు ఆయువుపట్టు చెరువులని తెలిపారు. చెరువు కరకట్ట బలంగా ఉంటే భూగర్భ జలాల వృద్ధి జరుగుతుందని తెలిపారు.ఇటీవల కురిసిన వర్షాల వల్ల చెరువుల కరకట్టలు ప్రమాదం అంచున ఉన్నాయని, వాటి బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు.చెరువు కట్టలు తెగితే విలువైన నీరు వాగులు, వంకల పాలవుతుందని తెలిపారు.చెరువు కట్టలను శాస్త్రీయంగా బలోపేతం చేస్తామని, చెరువులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య, పంచాయతీ కార్యదర్శి కోల ప్రభు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, ఓబిసి కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, నాయకులు కొమ్ము సోమన్న, కొమ్ము ప్రభాకర్, కొమ్ము కృష్ణ, కొమ్ము మల్లేష్, వీఆర్ఏ వెంకన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సమీక్ష సమావేశం



అక్షర విజేత సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, వినాయక చవితి మరియు మిలాద్ ఉన్ నబీ పండుగల కార్యక్రమంలో పోలీస్ వివిధ మతాల పెద్దలతో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అందరూ కలిసిమెలిసి ఉండి శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని సూచించారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునేటప్పుడు ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేని ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ సమస్య ఉన్నా సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు శిఖాలు నమ్మవద్దని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో వివిధ మత పెద్దలు, వినాయక మండప ఆర్గనైజర్లు త్రీ టౌన్ ఎస్ఐలు తిరుపతి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సమీక్ష సమావేశం





అక్షర విజేత సిద్దిపేట భిన్నత్వంలో ఏకత్వంలో అందరూ కలసి పండుగలు నిర్వహించుకోవాలి. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసిపి మధు, మాట్లాడుతూ జాతి మతం కులం వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు

అన్ని మజీదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎలా పనిచేస్తున్నాయో ప్రతిరోజు మానిటర్ చేసుకోవాలని తెలిపారు. హైదరాబాదులో మిలాద్ ఉన్ నబీ ఏరోజు జరుపుకుంటున్నారో ఆరోజు కూడా సిద్దిపేట పట్టణంలో జరుపుకోవాలని తెలిపారు. మరియు ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు.

మరియు ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుంది, అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు.యువతతో తల్లిదండ్రులు పెద్దలు కమ్యూనికేషన్ సత్సబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. యువత ఆలోచన పెంచుకోవాలి ఆవేశాన్ని తుంచాలని తెలిపారు మైండ్ సెట్ మంచిగా ఉంటే మంచి ఆలోచనలు వస్తాయని తెలిపారు.

ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమం గురించి పాటుపడాలన్నారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును త్రుంచివేయాలని తెలిపారు. సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అట్లాంటివి కుల పెద్దలైన మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. ఏ సమస్య ఉన్న డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తంజమ్ ప్రెసిడెంట్ మరియు కార్యవర్గ సభ్యులు ముస్లిం పెద్దలు మమ్మద్ మునీర్, మహమ్మద్ రియాజుద్దీన్, అబ్దుల్ మోయిజ్, మహమ్మద్ గౌస్, సలీం, వజీర్, రియాజ్, అబ్దుల్ రహీం మరియు తదితరు ముస్లిం పెద్దలు, మిలాద్ ఉన్ నబీ కమిటీ మెంబర్లు, మజీద్ ఇమామ్లు,మరియు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో అన్నదాన సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే -ఆది శ్రీనివాస్**

**-స్థలాన్ని పరిశీలించిన విప్, కలెక్టర్**





అక్షర విజేత వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో అన్నదానం సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలోని శివార్చన మండపం వద్ద సత్రం నిర్మాణానికి స్థలాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ ఈఓ వినోద్ రెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడాతు బీసీ అండ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తాను ఇటీవల స్వామి వారి దర్శనం సందర్భంగా చేసిన ప్రకటనలో భాగంగా ఈ రోజు స్థల పరిశీలన చేశామని తెలిపారు. రాజన్న భక్తులకు సులభంగా వేగంగా దర్శనం, వసతి ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బ్రేక్ దర్శనం అమలు చేస్తునామని తెలిపారు. అలాగే భక్తులకు నిత్యం అన్న దానం అందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రోజు 15,000 మంది భోజనం చేసేలా భవనాన్ని నిర్మించెలా ప్రతిపాదనలు రూపొందించాలని, ఈ శనివారం లోగా అందజేయాలని అధికారులను ఆదేశించారు.

# ఎస్సైలను సన్మానించిన విశ్రాంతి ఉద్యోగులు

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి కాగాజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా బదిలీపై వచ్చినటువంటి ఎస్సై ధీకొండ రమేష్, ఎస్సై సుధాకర్ ను విశ్రాంత ఉద్యోగుల సంఘం కాగజ్ నగర్ సంఘ బాధ్యులు, సభ్యులు మర్యాదపూర్వకంగా
కలిసి వారిని అభినందించి, వారికి పూలమాలతో ఆహ్వానించి, శాలువాలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వాన్ని చాటిన కానిస్టేబుల్ భూమలింగం



అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట పట్టణానికి చెందిన మహిళ సిద్దిపేట ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో బి పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న వన్ టౌన్ కానిస్టేబుల్ భూమలింగం, వెంటనే స్పందించి సిద్దిపేట మిత్ర బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చికిత్స ఆమె యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సంవత్సరం బుధవారం రోజు వరకు ఆసుపత్రిలో చికిత్స అత్యవసర పరిస్థితుల్లో పొందుతున్న వ్యక్తులకు, పోలీస్ అధికారులు సిబ్బంది కలసి 133 మంది రక్తదానం చేయడం జరిగింది.

# యువత మాదకద్రవ్యాల జోలికే వెళ్లొద్దు

**-ఎస్ఐ దాసరి మహిపాల్ రెడ్డి!!**



అక్షర విజేత, శివంపేట. నవ సమాజ నిర్మాణంలో యువతనే ముందుండాలని, అలాంటి యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దని శివంపేట ఎస్ఐ దాసరి మహిపాల్ రెడ్డి అన్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రమైన శివ్వంపేటలోని జేకే పంక్షన్ హాలులో బుధవారం మాదకద్రవ్యాల నిర్మూలన,సైబర్ మోసాలపై అప్రమత్తత, వినాయక నవరాత్రుల కోసం శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈసమావేశంలో శివంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా గంజాయి, హుక్కా, డ్రగ్స్ కొనుగోలు చేసిన, అమ్మిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం రాష్ట్ర పోలీస్ కంట్రోల్ రూంలో టీఎస్ నాబ్ వెబ్ సెట్ ఓపెన్ చేయడం జరిగినదని, ప్రతి జిల్లాకో ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తోందని ఆయన అన్నారు. సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలకు ప్రజలు దూరంగా ఉండాలని బ్యాకింగ్, ఓటీపీ వివరాలు అపరిచిత వ్యక్తులతో పంచుకోకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. వినాయక నవరాత్రులను ఆనందంగా జరుపుకోవాలి..

త్వరలో నిర్వహించబోయే వినాయక నవరాత్రులను భక్తి శ్రద్దలతో, గౌరవప్రదంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని శివంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వినాయక మంటపాల వద్ద భక్తి పాటలు మాత్రమే పెట్టాలని, సినిమా పాటలు ఇతరత్ర ఏవైనా వినిపిస్తే మాత్రం ఖచ్చితంగా మైక్ లను అక్కడి నుండి తొలగింపజెయిస్తామని ఎస్ఐ మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. మంటపాల నిర్వహణకు అనుమతుల కోసం ఆన్ లైన్ లో అప్లికేషన్ పూర్తి చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. నవరాత్రులు అంటే 9 రోజుల పాటు జరుపుకునే ఒక భక్తి పండగని, 9 రోజులకే గణేష్ నిమజ్జనం చేయాలని, తొమ్మిది రోజుల తర్వాత ఉంటే పోలీస్ సిబ్బంది అక్కడికి వచ్చి వినాయకులను తరలించాల్సి వస్తుందని ఆయన సూచించారు. నిమజ్జనం రోజున తగిన జాగ్రత్తలు పాటించాలని, ఎట్టి పరిస్థితులలో మాత్రం డీజేకు అనుమతులు లేవని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవదాసు, కానిస్టేబుల్ జానీ, రాజు, గోపాల్, ఆనంద్, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పర్యటన వివరాలు

అక్షరవిజేత, దేవరకొండ : చందంపేట మండలంలో ఉదయం 11.30 గంటలకు హ్యాంక్యతండ గ్రామ పంచాయతీ పరిధిలో లెడ్పుతండ నుండి కొరట్ల వరకు రూ. 2.25కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంఖుస్థాపన చేయనున్నారు మధ్యాహ్నం 12గంటలకు కొరట్ల గ్రామ పంచాయతీ పరిధిలో కంబాలపల్లి పిడబ్ల్యుడి రోడ్డు నుండి కోరట్ల వరకు రూ. 80లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంఖుస్థాపన చేయనున్నారు కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు



# పారిశ్రామిక వాడ బొల్లారం, కాజిపల్లిలో సంగారెడ్డి జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు పర్యటన

**-వలస కుటుంబాలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామమన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్**

**-కాజిపల్లి లో పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన ,బొల్లారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ**




**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** పారిశ్రామిక వాడ కాజిపల్లి లోని వలస కుటుంబాల కాలనీలో మౌలిక వసతులు మెరుగుకు కృషి చేయునట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బొల్లారం ,కాజిపల్లి గ్రామాలలో పర్యటించారు. కలెక్టర్ ముందుగా ఖాజిపల్లి గ్రామంలో జిఎంఆర్ కాలనిలో వలస కుటుంబాల తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ వలస కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వలస కుటుంబాల సమస్యల పరిష్కారం కోసం కావలసిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయనున్నట్లు తెలిపారు. కాలనీలో పాఠశాల నిర్మాణం కోసం స్థల పరిశీల చేశారు . ఈ సందర్భంగా అంగన్వాడి పాఠశాలను తనిఖీ చేశారు. జిన్నారం మండలంలో తాగునీటి ఎద్దడికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బొల్లారం మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు, సిబ్బందిపనితీరును పరిశీలించారు. బొల్లారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్నా వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. సమయపాలన పాటించాలని వర్షాల కారణంగా వైరల్ ఫీవర్ లు, సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. బొల్లారంలో బిఎల్వోలు సర్వే చేస్తున్న ఓటరు జాబితా ఎస్ఎస్ఆర్ పరిశీలనలో భాగంగా కలెక్టర్ ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితా సర్వే పరిశీలించారు . అనంతరం గ్రామ శివారులోని మాధవానికుంట చెరువును పరిశీలించారు. చెరువు ఎఫ్ టి ఎల్ పరిధి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు, చెరువులను కాపాడుకోవాలని అన్నారు . గ్రామంలోని రెసిడెన్షియల్ పాఠశాలలో ఎస్ఎస్ఆర్ ఫండ్స్ కింద అవసరమైన మరమ్మత్తు పనులు మౌలిక వస్తువులు కల్పనకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ , పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఏం& హెచ్ ఓ గాయత్రీ దేవి , తహసీల్దార్ భిక్ష పతి , మునిసిపల్ చైర్మన్ రోజా బాల్ రెడ్డి , బొల్లారం మునిసిపల్ కమిషనర్ మంగతాయారు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హత్నూర మండలంలో వినాయక చవితి సందర్భంగా శాంతి కమిటీ సమావేశం

**-ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా పండుగ జరుపుకోవాలన్న: జిన్నారం సీఐ సుధీర్ కుమార్**





**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలోని బి.ఎన్.రెడ్డి ఫంక్షన్ హాల్ లో హత్నూర మండలం శాంతి కమిటీ ఆధ్వర్యంలో పోలీసులు, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్స్ ఆధ్వర్యంలోసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిన్నారం సీఐ సుధీర్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మండలంలోని వివిధ గ్రామాల యువకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రులు జరుపుకోవడం కోసం పోలీసుల అనుమతి తీసుకొని మంటపాళ్లను ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. అయితే నవరాత్రులు పూర్తి అయ్యేవరకు మండలంలోని యువకులందరూ సహకరించాలని, ఎలాంటి గొడవలు జరగకుండా, శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని సిఐ సుధీర్ కుమార్ తెలిపారు. మంటపాల వద్ద ఎలక్ట్రిసిటీతో జాగ్రత్తగా ఉండాలని, లూజ్ కనెక్షన్లు వేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని ఆయన తెలిపారు. మంటపల వద్ద భక్తిశ్రద్ధలతో ఆనంద ఉత్సవాల మధ్యన పండుగను, నవరాత్రులను పూర్తి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# బీసీ జన కుల గణన చేసి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే ఎన్నికల జరపాలి

**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**



**అక్షరవిజేత,దేవరకొండ :**దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్ లో తాటుకోల్ ఎక్స్ రోడ్ నందు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేసినారు. రోడ్డు దిగ్బంధం చేశారు. రాకపోగల వాహనాలు ఇరువైపులా ఆగి పోయినాయి. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ విషయంలో మభ్యపెట్టి మోసం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పినప్పటికీ 9 నెలలు గడిచినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బీసీలను రాజకీయంగా ఎదగకుండా అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు.

హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో బత్తుల సిద్దేశ్వర పటేల్, జక్కని సంజయ్ కుమార్ నేత, వరంగల్ జిల్లా గీసుకొండలో ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుండగా ప్రభుత్వము ప్రజల మనోభావాలు, ప్రాణాల కంటే అగ్రవర్ణ నాయకులు అధికారమే ధ్యాసగా చూస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం బీసీ జన కులగలను జరిపి తర్వాతే 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదేవిధంగా ప్రభుత్వం కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు, బీసీ సంక్షేమ సంఘం డివిజన్ నాయకులు కూరెళ్ళ కృష్ణ చారి,బీసీ మహిళా అధ్యక్షురాలు చేరుపల్లి జయలక్ష్మి, నల్గొండ జిల్లా బీఎస్పీ మహిళా అధ్యక్షురాలు కొండ లలిత,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు తూటుపల్లి శ్రీనివాసు, బిజెపి యువజన రాష్ట్ర నాయకులు పగిళ్ల సాగర్, గౌరోజు బ్రహ్మచారి,వడ్డెర సంఘం డివిజన అధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ,మేదర సంఘం అధ్యక్షులు బొమ్మిడి వెంకటయ్య,ఓ బి సి మండల అధ్యక్షులు కడ్తాల బాలస్వామి, గొడుగు సతీష్ ముదిరాజ్, కోటేశ్వరరావు, నాయి బ్రాహ్మ అధ్యక్షులు కానుగుల మోహన్ బాబు, లింగంపల్లి గోవిందు, లింగంపల్లి యాదయ్య, మీనాక్షి, ముత్తమ్మ, మహమ్మద్ ఫాతిమా, ఎరుకలి వెంకటమ్మ, వనం చంద్రకళ, ఉమా, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు

# కోహెడ మండల కేంద్రంలో ప్రభావితమైన ప్రాంతాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ,పోలీస్ కమిషనర్



**అక్షర విజేత సిద్దిపేట** ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బదుగుల చెరువు పూర్తిగానిండి ఓవర్ ఫ్లోగ వస్తున్న వాటర్ నాలా ద్వారా ప్రవహిస్తూ కోహెడ గ్రామంలోని కొన్ని ప్రాంతాలలో ఇండ్లలోకి ప్రవహించడంతో ఇండ్లు దెబ్బతిన్నాయి. డ్రైనేజ్ కూడా దెబ్బతిని ఇండ్లలోకి నీరు వచ్చింది. ఈ ప్రాంతాలను పరిశీలించి బాధితులతో మాట్లాడి భరోసా ఇచ్చిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధిక వర్షాలతో దెబ్బతిన్న మరియు కూలిపోయిన ఇండ్ల వివరాలను త్వరగా అందించాలని, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలోని ఇండ్లలో మరియు పరిసర ప్రాంతాల్లో నిలిచిన నీటిని జెసిబి ద్వారా కాలువ తీసి నాలాలోకి మళ్లించాలని, గ్రామంలో ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్లపదలను తొలగించి శుభ్రంగా చేయాలనీ,



వ్యాధులు ప్రబలకుండా సానిటేషన్ పగడ్బందీగా నిర్వహించి ఫాగింగ్, నిలువ నీళ్లలో ఆయిల్ బాల్స్ వేయాలని, నాలాలపై అక్రమ నిర్మాణాలు గుర్తించి నివేదిక ఇవ్వాలని, పంచాయతీరాజ్ ఇంజనీర్లతో గ్రామంలో అతి వర్షాలతో చెడిపోయిన డ్రైనేజీ ని పరిశీలించి దానిని వెడల్పు చేయడంలోతు చేయడం మరియు పూడికను తొలగించేందుకు ప్రతిపాదనలు పంపాలని తాసిల్దార్ సురేఖ, ఎంపీఓ శోభ లను ఆదేశించారు. వీధి కుక్కలను పట్టించి సిద్దిపేటలో ఉన్న ఎనిమల్స్ బర్త్ కంట్రోల్ సెంటర్లో ఆపరేషన్ చేయించి వదిలి పెట్టాలని గ్రామపంచాయతీ అధికారుల ఆదేశించారు.

బదుగుల చెరువు నుండి తీగలకుంటపల్లి చెరువు వరకు నాలాను పూర్తిగా నిర్మించుటకు, ఇప్పటికీ ఉన్న వాల్ కు రిటైనింగ్ వాల్ ఎత్తు పెంచడం మరియు లోతు పెంచి నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, ఏసీపి సతీష్ తదితరులు ఉన్నారు.

# ఉద్యోగ విరమణ చేసిన సింగరేణి సివిల్ అధికారులకు ఘన సన్మానం



**అక్షర విజేత మందమర్రి** మందమర్రి ఏరియా సింగరేణి సివిల్ కార్యాలయంలో ఆఫీస్ సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న బండారి రాజేందర్, జెఈ వెంకటేశ్వరరావు, ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ ముఖ్య గౌరవ అధ్యక్షులు పరంధాం కుమార్, గౌరవ అధ్యక్షులు టి తిరుపతి రెడ్డి, అధ్యక్షుడు బర్ల నాగమల్లేష్, ఆధ్వర్యంలో సివిల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం వీరిని ఘనంగా సన్మానించారు,

ముందుగా సన్మాన గ్రహీతలకు పూలదండలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు,

అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ చేసిన అధికారులతో తమకు ఉన్న అనుభవాలను పంచుకున్నారు, ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ.. తమను సన్మానించిన సివిల్ కాంట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులకు తోటిఉద్యోగులు అందరికీ తమ కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గుంటి రవీందర్, జనరల్ సెక్రెటరీ బర్ల చంద్రశేఖర్, కోశాధికారి సిహెచ్ శ్రీనివాస్, ఇతర కార్యవర్గ సభ్యులు, సివిల్ కాంట్రాక్టర్స్, సివిల్ డివైఎస్ఈ శ్రీధర్, జెఈ దేవకుమార్, సివిల్ సూపర్వైజర్లు, సివిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

## -వదంతులను నమ్మొద్దు అని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి విజ్ఞప్తి



**అక్షర విజేత, తాండూరు:** వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని దుర్గా గ్రాండ్యూర్ లో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డితో పాటు మున్సిపల్ చైర్మన్ ప్రజా ప్రతినిధులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, ముస్లిం మత పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ వచ్చే వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.చవితి, నిమజ్జన ఉత్సవాలలో కొందరు ఆకతాయిలు సృష్టించే వధంతులు, అసత్య ప్రచారాలను నమ్మరాదని సూచించారు. తాండూరు పట్టణం అంటేనే మతసామరస్యతను చాటుతుందని, దానిని అందరు పటిష్కాటంగా కాపాడుకుందాం అని అన్నారు. అదేవిధంగా వినాయకులు ప్రతిష్టించే వారు పోలీస్ శాఖ ద్వారా అనుమతులు పొందాలన్నారు. మండపాల వద్ద డీజే, సౌండ్ లతో ఇతరులను ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు. నిమజ్జనం రోజున వినాయకులను త్వరగా తరలించేందుకు మండపాలు ఏర్పాటు చేసిన వారు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. త్వరగా తరలిస్తేనే అందరు వినాయకులను చూస్తారని అన్నారు. వినాయక ఉత్సవాలపై సీసీ నిఘా, వాలంటీర్ల పర్యవేక్షణ ఉంటుందన్నారు.శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగించే ప్రయత్నాలు చేస్తే వారిపై చట్టపురంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు, ఉత్సవ సమితి ప్రతినిధులు, రాజకీయ నేతలు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా జరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, తాండూరు తహసీల్దార్ తారాసింగ్, కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి, కౌన్సిలర్లు నీరజాబాల్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ జుబేర్ లాల, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలీం, పట్టణ సీఐ సంతోష్ కుమార్, రూరల్ సీఐ అశోక్ కుమార్, హిందూ ఉత్సవ సమితి సభ్యులు. పలువురు రాజకీయ. సంఘాల నాయకులు, విద్యుత్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో పలు ప్రాంతాల్లో సందర్శించిన కమిషనర్ అశ్రిత్ కుమార్





**అక్షర విజేత సిద్దిపేట** పట్టణంలోని 18 వ వార్డులో హనుమాన్ నగర్ లో కమిషనర్ అశ్రిత్ కుమార్ పర్యటించారు. వాటిలో పారిశుధ్య పనులు సరిగా నిర్వహించాలని పారిశుద్ధ సిబ్బందిని ఆదేశించారు. మురికి కాలువల చుట్టూ ఉన్నటువంటి పిచ్చి మొక్కలను చీదును వెంటనే తొలగించాలని మరియు మురికి కాలువ పైభాగం ఉన్నటువంటి మట్టిని సైతం తొలగించాలని లేదంటే మట్టి మురుగు కాలువలు పడి మీరు నిలిచిపోతాయని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ద్వారా మురుగు నీరు వెళు న్నప్పటికీ మురుగు కాలువలను మట్టిని తొలగించాలని ఆదేశించారు.

వార్డులో పర్యటిస్తున్న సందర్భంలో పాత సామాన్ లు గృహాల మధ్యలో ఇష్టం వచ్చినట్లుగా పాత సామాన్లు వేయటం మరియు అదే ప్రాంతంలో సామిల్ వారు సైతం కట్టే మొద్దులు ఖాళీ స్థలంలో వేయడం గమనించిన కమిషనర్ వెంటనే వారికి నోటీసులు జారీ చేసి వాటిని తొలగించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. లేనిపక్షంలో వాటి వలన దోమలు, విష కీటకాలు, పాములు వచ్చి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తాయన్నారు. హనుమాన్ నగర్ లో పగటిస్తుండగా పాలు ప్రాంతాల్లో నూతన సీసీ రోడ్లు వేయాలని కమిషన్ దృష్టికి అడ్డగట్ల శేఖర్,అంజి తీసుకువచ్చారు. వార్డులో మిని వాటర్ ట్యాంక్ అపరిశుభ్రంగా ఉండడం గమనించి వెంటనే నీటి సరఫరా సిబ్బందిని పిలిపించి శుభ్రం చేపించి బ్లీచింగ్ పౌడర్ వేపించారు. నర్సాపూర్ చౌరస్తా వద్ద గల టీ హెూటల్ నిర్వాహకుడు రోడ్డుపైన టీ గ్లాసులు పడవేసి ఉండడం గమనించిన కమిషనర్ వెంటనే అతని పిలిచి మరోసారి ఇలా రోడ్డు మీద పడవేయవద్దని చిత్త డబ్బా ఏర్పాటు తీసుకొని దాంట్లో మాత్రమే వేయాలన్నారు. ఎర్ర చెరువు పైన వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజు తో కలిసి పర్యటించారు. ఎర్ర చెరువులో ఉన్నటువంటి గుర్రపు డెక్క తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఎర్ర చెరువు పైన చీదును, పిచ్చి మొక్కలను తొలగింప చేశారు. కట్ట పైన ఉన్నటువంటి పిచ్చి మొక్కలను గన్నేరు చెట్లను తొలగించాలన్నారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, ప్రజాప్రతినిధులు అడ్డగట్ల శేఖర్,అంజి, బందారం రాజు మరియు అధికారులు అన్వేష్ రెడ్డి ఏఈ,వనిత సానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర విజేత కథనానికి స్పందన

## -నీటి సదుపాయం కల్పించిన గ్రామపంచాయతీ అధికారులు





**అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి** : 'నీటి సమస్య తీర్చాలని గ్రామపంచాయతీలో ఖాళీ బిందెలతో నిరసన' అనే శీర్షిక పేరిట ఈనెల 5న ప్రచురితమైన అక్షర విజేత కథనానికి బిచ్కుంద గ్రామపంచాయతీ అధికారులు స్పందించారు. మండల కేంద్రంలోని నాలుగు ఐదు వార్డులలో నీటి సమస్యను తీర్చడానికి అన్నదమ్ముల చెరువులో మోటారుకు సింగల్ ఫేస్ వైర్ లైన్ వేయడంతోపాటు ఉదయం కాలనీలో వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేయడం జరిగింది. అనంతరం 14,15 వార్డులలో దోమల మందు పిచికారి చేయడం జరిగింది. దీంతో బిచ్కుంద గ్రామ ప్రజలు ఎంపీఓ అబ్బా గౌడ్,గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరారు.

# వినాయక నిమజ్జన సమన్వయ సమీక్ష సమావేశం





**అక్షర విజేత సిద్దిపేట** గణేష్ నవరాత్రుల సందర్భంగా మండలపాల కమిటీ నిర్వాహకులు మున్సిపల్, పోలీసు,విద్యుత్ అధికారులు సూచించే జాగ్రత్తలు తప్పక పాటించాలని,మండపాల సభ్యులందరు అధికారులకు సహకరించాలని కోరారు. రోడ్లపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకూడదని రోడ్ల పైన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయటం వలన రవానాదారులకు ఇబ్బందులు తలెత్తుతాయని కావునా మండపాల వద్దనే ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

నవరాత్రులు పూర్తయిన అనంతరం గణేశుని విగ్రహం నిమజ్జనానికి తీసుకెళ్తున్న రోజున మండపం నిర్వాహకులు ప్రజలకు సహకరిస్తూ మండపాన్ని తీసేసిన వెంటనే ఎలాంటి అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు. ప్రతిరోజు మున్సిపల్ వారి చెత్త వాహనం ఉదయాన్నే ఇంటింటికి వెళ్తూ చెత్త సేకరిస్తుంది కాబట్టి వినాయక మండపాలను చెత్త వాహనం వెళ్ళుటకు మార్గం ఉండేలా మండపం ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్ధ్య పనులు నిర్వహిస్తూ, చీకటి వేళలో భక్తులకు అసౌకర్యం కలగకుండా విద్యుత్ దీపాలను సైతం ఏర్పాటు చేస్తామన్నారు.వర్షాలు అధికంగా పడినందువల న నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుంది కాబట్టి చెరువుల వద్దకు ఎవరిని వెళ్లేనివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో వెళ్ళే మార్గంలో అడ్డుగా ఉండే చెట్ల కొమ్మలు మాత్రమే కత్తిరించాలని చెట్లను నరకకుండా చూడాలన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం జరిపే ప్రతి చెరువు వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని,బారికెడ్ లను ఏర్పాటు చేయాలని , నిమజ్జనానికి వచ్చే భక్తుల కొరకు చెరువుల వద్ద త్రాగునీటిని ఏర్పాటు చేయాలని, ముందు జాగ్రత్తగా చెరువుల వద్ద గజ ఇతగాళ్ళు, రెస్క్యూ టీం సభ్యులు ఎప్పుడు అందుబాటులో ఉండాలని, రాత్రి వేళలో భక్తులకు అసౌకర్యం కలగకుండా చెరువుల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు.

కౌన్సిల్ సభ్యులతో సైతం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని కౌన్సిల్ సభ్యులంతా కూడా తమ తమ వార్డులోని వినాయక మండపాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల నిర్వాహకులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. వర్షాల కారణంగా మండపాల నిర్వహకులు విద్యుత్ పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు.నిమర్జన కార్యక్రమంలో మున్సిపల్, పోలీసు సిబ్బంది తరహాలో ఎన్ సి సి. ఎన్ ఎస్ ఎస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వారు పాల్గొనేలా చూస్తామన్నారు.

పట్టణంలో వినాయక నిమజ్జనం దాదాపు మూడు రోజులు నిర్వహించే అవకాశం ఉన్నందున పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నిర్వాహకులు అందరూ మున్సిపల్,పోలీస్ శాఖల వారు సూచించిన మార్గాల ద్వారానే గణపతులను చెరువులలో నిమజ్జనం చేయాలని సూచించారు. సిద్దిపేట పట్టణాన్ని ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల నిఘా ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని ,పట్టణంలో ఈసారి దాదాపు 600 గణపతులను నెలకొల్పనున్నట్లు తెలియజేసారు. సమావేశం అనంతరం కోమటి చెరువు బైపాస్ రోడ్డు వైపున గణేష్ విగ్రహాలను నిమజ్జనం జరిపే ప్రాంతంలో అందరూ కలిసి పర్యటించడం జరిగింది. కార్యక్రమంలో ప్రేరణ డి ఇ ,శ్రీనివాస్ రెడ్డి మేనేజర్,మున్సిపల్ ఏ యి లు,సానిటరీ ఇన్స్పెక్టర్ లు, విద్యుత్ , అగ్నిమాపక, ఎక్సైజ్ శాఖ తదితర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

## కలెక్టర్ ఆదర్శ్ సురభి

**అక్షర విజేత గద్వాల్** : పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పెట్టి పూజించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. బుధవారం కాలుష్య నియంత్రణ మండలి సహాయ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ డా. విద్యులతతో కలిసి ఆయన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com